పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



గిరినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతంలో పాల్గొన్న గర్భిణులు

రంగారెడ్డినగర్: అంగన్‌వాడీ కేంద్రాల నుంచి అందజేస్తున్న పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఎదుగుతారని రంగారెడ్డిన గర్ సెక్టార్ సూపర్‌వైజర్ జె.జ్యోతి అన్నారు. 'పోషణ్ మహా ప్రోగ్రాం' కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గిరిన గర్ 1, 2, 3 అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు చెన్నారెడ్డినగర్- 2, బీజేఆర్ నగర్ -5 అం గన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం చిన్నారులకు అన్నప్రాసనతో పాటు అక్షరాభ్యాసం, గర్భిణు లకు సీమంతం నిర్వహించారు. ఈ సందర్భం గా జ్యోతి మాట్లాడుతూ..గర్భిణులు పోషక విలువలు గల పాలు, గుడ్లను క్రమం తప్పకుం డా తీసుకోవడంతో పాటు అంగన్‌వాడీ కేం ద్రాల నుంచి అందజేస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎస్.నీరజ, నసీమాబేగం, వాణి, కృష్ణవేణి, సునీత, ఆశా వర్కర్ నస్రీన్ బేగం, మహిళా మండలి నాయకురాలు భార తి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి గాయాలు

కుత్బుల్లాపూర్: వంట చేస్తుండగా ప్రమాదవ శాత్తు సిలిండర్ పేలడంతో పలువురికి గాయా లైన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరి ధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. దూలపల్లి అయ్యప్ప కాలనీలో ఈ నెల 10న రాత్రి 9.30 గంటల ప్రాంతంలో హిం దూజ(39) అనే మహిళ గ్యాస్‌పై వంట చేస్తుం డగా అకస్మాత్తుగా సిలిండర్ పేలింది. ఈ ఘట నలో హిందూజతో పాటు ఆమె కుటుంబ సభ్యులు ఐశ్వర్య(20), కృష్ణ(35), మారుతి (40), బాబు (44), సోపానా (24) గాయప డ్డారు. క్షతగాత్రులను సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?

రోడ్డును ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభాలు

- వాటి పక్కనే వాహనాల పార్కింగ్
- అధికారుల సమన్వయ లోపంతో వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం

రంగారెడ్డినగర్: ప్రధాన రోడ్లు, చౌరస్తాల సమీ పంలో రాకపోకలకు ఆటకం కలుగకుండా కోట్లాది రూపాయలు వెచ్చించి పూర్తి చేసిన విస్త రణ పనులు ఆయా శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో నీరు గారి పోతున్నాయి. ఎక్కడైనా రోడ్డు పనులు చేపట్టే సమయంలో ముందుకుగా అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు తరలించిన తదనంతరమే సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేపట్టాల్సి ఉంటుంది. కానీ కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో ప్రధాన రోడ్ల విస్తరణను అధికారులు



గాజులరామారం- షాపూనగర్ రోడ్డులో స్తంభాలను ఆనుకుని ఆటో ట్రాలీ పార్కింగ్

విద్యుత్ స్తంభాలను తరలించకుండానే పూర్తి చేశారు. దీంతో చాలా ప్రాంతాల్లో ప్రధాన రోడ్ల పైకి విద్యుత్ స్తంభాలు వచ్చాయి. కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలను ఆనుకునే వాహనాలను నిలుపుతుండటంతో కొత్త సమస్యలు తెచ్చిపెడు తున్నాయి. రాకపోకలకు సమస్యలు తలెత్తకుం డా సమన్వయంగా వ్యవహరించాల్సిన విద్యుత్, ట్రాఫిక్, జీహెచ్‌ఎంసీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్న దాఖలు కనిపించడం లేదు.

విద్యుత్ శాఖ అధికారులకు లేఖలు రాసినా..

రాకపోకలకు ఆటంకంగా మారిన విద్యుత్ స్తం భాలను పక్కకు తరలించాలని జీహెచ్‌ఎంసీ అధికారులు సంబంధిత విద్యుత్ శాఖ అధికారు లకు లేఖలు రాసినా అవి బుట్ట దాఖలవుతు న్నాయి. వాటిని తరలించేందుకు నిధులు విడు దల చేస్తేనే తరలిస్తామన్నట్లుగా విద్యుత్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు.

చలాన్లపైనే దృష్టి పెడుతున్న ట్రాఫిక్ పోలీసులు..

విద్యుత్ స్తంభాలను ఆనుకుని రోడ్లపక్కన లారీలు, ట్రావెల్స్ వాహనాలను పార్కింగ్ చేస్తున్నా ట్రాఫిక్ పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. ట్రాఫిక్ సిగ్నల్స్ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వ హిస్తూ చలాన్లు వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో రోడ్లపై వాహనాల పార్కింగ్‌తో ఇతర వాహనదారులకు ఇబ్బందిగా మారుతోంది.

ప్రమాదాలకు నిలయాలుగా స్తంభాలు

- షాపూర్‌నగర్ నుంచి గాజులరామారం వైపు వెళ్లే రహదారిలో వాటర్ వర్క్స్ కార్యాలయం మూల మలుపు సమీపం లో, షాపూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం సమీపంలోని మలుపు వద్ద విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా రోడ్డుపైనే ఉన్నాయి. దీంతో కొందరు ఆటోలు, ట్రాలీలను స్తంభాలకు ఆనుకుని నిలుపు తున్నారు. రాత్రి వేళల్లో వేగంగా వెళ్లే ద్వి చక్ర వాహనదారులు ఈ స్తంభాలను గమ నించక ఢీకొట్టి గాయాలైన ఘటనలు అనే కమున్నాయి.
- జీడిమెట్ల బస్ డిపో నుంచి షాపూర్‌నగర్‌కు వచ్చే రహదారిలో పలు చోట్ల స్తంభాలు రోడ్డుపైకి వచ్చాయి. వాటిని పక్కకు తరలించడంలో విద్యుత్ శాఖ అధికారులు విఫలమయ్యారు.
- సుమారు రూ.2 కోట్ల నిధులు వెచ్చించి నాలుగు సంవత్సరాల క్రితం ఐడీపీఎల్ చౌరస్తా నుంచి రంగారెడ్డిన గర్ శివాజీ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా విస్తరణ పనులు చేప ట్టారు. మధ్యలో డివైడర్‌ను సైతం ఏర్పాటు చేశారు. అయితే జగద్గిరిగుట్ట నుంచి ఐడీపీఎల్ చౌరస్తాకు వచ్చే మార్గం లో ఎర్రగోడలు దాటిన తరువాత రోడ్డును వెడల్పు చేసినా విద్యుత్ స్తంభాలను మాత్రం తరలించ లేదు. దీంతో ఈ స్తం భాలను ఆనుకునే ప్రైవేట్ ట్రావెల్స్‌కు సం బంధించి వాహనాలు, మినీ లారీలను నిలుపుతున్నారు. దీంతో కోట్లాది రూపా యల నిధులు వృథాగా మారుతున్నాయి.
- కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా నుంచి కుత్బుల్లాపూర్ గ్రామానికి వెళ్లే మార్గంలో సర్కిల్ కార్యాలయం సమీపంలోనే విద్యుత్ స్తంభాలు రోడ్డుపైకి ఉన్నాయి. వాటిని తరలించడంలో సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది.

విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం..

ప్రధాన రోడ్లపై ప్రమాదకంగా ఉన్న విద్యుత్ స్తంభాల విషయమై విద్యుత్ శాఖ అధికా రుల దృష్టికి తీసుకువెళ్లి రాకపోకలకు సమ స్యలు తలెత్తకుండా చూస్తాం. కుత్బుల్లా పూర్ సర్కిల్ కార్యాలయ సమీపంలోని స్తం భాలను తొలగించేందుకు విద్యుత్ శాఖ అధి కారులకు నిధులు చెల్లించాం. మిగతా ప్రాం తాల్లో అడ్డంగా ఉన్న స్తంభాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.

– లక్ష్మి గణేష్, సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్



జగద్గిరిగుట్ట-ఐడీపీఎల్ రోడ్డులో విద్యుత్ స్తంభాల వద్ద ప్రైవేట్ బస్సులు, వ్యాన్‌ల పార్కింగ్



షాపూర్‌నగర్ పీహెచ్‌సీ సమీపంలోని మూలమలుపు వద్ద రోడ్డు మీదనే విద్యుత్ స్తంభం



గణేశ్ లడ్డూ వేలం పాటలో భక్తులు పోటీ పడి వాటిని కైవసం చేసుకుంటున్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ బాచు పల్లి స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీలోని గణేశ్ మండపం వద్ద బుధ వారం నిర్వహించిన వేలం పాటలో ఎర్రం పాపిరెడ్డి రూ.2 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్నారు.

– నిజాంపేట్

సీఎంఆర్‌ఎఫ్‌తో కార్పొరేట్ వైద్య సేవలు



ఎల్‌ఓసీని అందజేస్తున్న డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

నిజాంపేట్: నిరుపేదలకు సీఎం సహాయనిధితో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుతున్నాయని నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. ప్రగతినగర్‌కు చెందిన సుధ, ఈశ్వర్ రెడ్డిలు అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న ధనరాజ్‌యాదవ్ ఈ విషయాన్ని ఎమ్మెల్యే వివేకానంద్ దృష్టికి తీసుకువెళ్లారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కింద రూ. లక్ష ఎల్ ఓసీని మంజూరు చేయించారు. సదరు పత్రాన్ని బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నిజాంపేట్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, కార్యనిర్వాహక కార్య దర్శి సాంబ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిస కావద్దు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌రావు

నిజాంపేట్: మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస రావు అన్నారు. బుధవారం బాచుపల్లి సీఐ ఉపేందర్‌తో కలిసి ఆయన 'సే నో టు డ్రగ్స్' పోస్టర్‌ను స్థానికంగా ఉన్న గణేశ్ మం డపాల వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. చెడు స్నేహాలు, సరదాగా కొందరు మత్తు పదా ర్థాలకు బానిసలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌ను అరికట్టడంతో పాటు వాటి వాడకాన్ని నిరోధించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రమేష్, నిజాంపేట్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన అంత్యక్రియలు

నిజాంపేట్: కాంగ్రెస్ సీనియర్ నేత కొలన్ గోపాల్‌రెడ్డి మాతృ మూర్తి కొలన్ కాంతమ్మ అంత్యక్రియలను బుధవారం నిర్వహిం చారు. ఆమె అంతిమ యాత్రలో గ్రామపెద్దలు, ప్రజాప్రతిని ధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు. నిజాంపేట్‌లోని గోపాల్‌రెడ్డి గృహం నుంచి శ్మశాన వాటిక వరకు అంతియ యాత్ర కొనసాగింది.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి



హాజరైన గణేష్ మండప నిర్వాహకులు, వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘం నాయకులు

జగద్గిరిగుట్ట: మిలాద్ ఉన్ నబీ, గణేష్ నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా జరుపుకో వాలని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ అన్నారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమా వేశానికి వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయ కులు, గణేష్ మండప నిర్వాహకులు సుమారు 200 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. వచ్చే వారంలో ఒకేసారి వచ్చే మిలాద్ ఉన్ నబీ -గణేష్ నిమ జ్జన కార్యక్రమాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకోవాలన్నారు.

ఎట్టకేలకు మరమ్మతులు షురూ..



సుభాష్‌నగర్: గుంతల మయంగా ఉన్న రోడ్డులో ఎట్టకేలకు అధికారులు స్పందించి బీటీ రోడ్డు వేశారు. గాజులరామారం డివి జన్ దేవేందర్ నగర్ ప్రధాన రోడ్డు కొంత కాలంగా గుంతల మయంగా మారింది. ఇక వర్షం పడితే సమస్య మరింత తీవ్ర రూపం దాల్చుతుంది. ఈ విషయమై ఇటీవల సాక్షి వరుస కథనాలతో సంబంధిత అధికారులు స్పందించారు. బుధవారం రోడ్డు వేశారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కుత్బుల్లాపూర్: ట్రాఫిక్ నిబంధనలు పాటించా లని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు హెచ్చరించారు. బుధ వారం దూలపల్లిలోని సెయింట్ మార్టిన్స్ ఇంజి నీరింగ్ కళాశాల, ఆటో స్టాండ్, పైపులైన్ రోడ్డు ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిబం ధనలను అతిక్రమించిన పలువురికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. చాలా వరకు ప్రమాదాలు వాహనదారుల తప్పిదాల వల్లే జరుగుతున్నాయన్నారు.



పట్టుబడిన వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ నాగరాజు

చిల్డ్రన్ ప్లే పార్కుగా సుందరీకరిస్తాం

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్ చౌరస్తా వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని పిల్లల పార్కుగా అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ దొడ్ల వెంకటే ష్‌గౌడ్ అన్నారు. బుధవారం జీహెచ్‌ఎంసీ అధి కారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీజేఆర్ నగర్‌లోని ఓపెన్ గ్రౌండ్‌ను అభివృద్ధి చేయడానికి కోటి రూపాయల నిధులు మంజూరయ్యాయని తెలి పారు. వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, కాంగ్రెస్ నాయకులు సమ్మారెడ్డి, అంజయ్య యాదవ్, మహేష్, షకీల్ మున్నా తదితరులు పాల్గొన్నారు.



గాజులరామారం రావినారాయణరెడ్డినగర్‌లో..



సోమయ్యనగర్ నవజ్యోతి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

వైభవంగా పూజలు

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు గణేశ్ మండపాల వద్ద అన్నదానం నిర్వహించి గణనాథులను నిమజ్జనాలకు తరలించారు. పలు చోట్ల లడ్డూ వేలం పాటలు నిర్వహించగా.. భక్తులు పోటీ పడి గణేశ్ లడ్డూలను సొంతం చేసుకున్నారు. చిన్నారులు, పెద్దలు తేడా లేకుండా అందరూ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్



చంద్రగిరినగర్‌లో కురుమ సంఘం ఆధ్వర్యంలోని వినాయకుడి వద్ద..



చింతల్ బీపీఎస్ ఒలంపియాడ్ స్కూల్‌లో గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న పాఠశాల చైర్మన్ కోటిరెడ్డి, చిన్నారులు.



సుచిత్రలో పూజలో పాల్గొన్న మహిళలు



రాయల్ డిగ్రీ కళాశాలలో నిమజ్జనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు



పద్మానగర్ ఫేజ్-2 వాగ్దేవి అపార్ట్‌మెంట్స్‌లో ..



భగత్‌సింగ్ నగర్‌లో జరిగిన అన్నదానంలో పాల్గొన్న సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్



ఆదిత్య విల్లాగ్రాండ్ క్లబ్ హౌజ్‌లో వినాయకుడి పూజలో పాల్గొన్న మహిళలు



షాపూర్‌నగర్‌లో గణేశ్ మండపంలో..



భౌరంపేట్‌లో పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

విద్యాప్రదాత గురు పురస్కార్ అవార్డు అందజేత

కుత్బుల్లాపూర్: వేంకటేశ్వరనగర్ సత్‌జ్ఞాన్ హైస్కూల్ ప్రిన్సిపాల్, లయన్ చింతల మల్లేశం విద్యాప్రదాత గురు పురస్కార్-2024 అవార్డును అందుకున్నారు. విద్యారంగాభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి, హైదరాబాద్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసి డెంట్ ఎంబీ కృష్ణయాదవ్ చేతుల మీదుగా బుధవారం చింతల మల్లేశం అవార్డును అందుకున్నారు. కార్యక్ర మంలో ఫెమినా, డాక్టర్ సూర్య రేవతి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ ఏవీ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యాప్రదాత గురు పురస్కార్-2024 అవార్డును అందుకుంటున్న చింతల మల్లేశం

చెరువులో దూకి ఆత్మహత్యాయత్నం

- కాపాడిన జీహెచ్‌ఎంసీ, డీఆర్‌ఎఫ్ సిబ్బంది
- పరిస్థితి విషమం.. ఆసుపత్రికి తరలింపు

సుభాష్‌నగర్: చెరువులో దూకి ఆత్మహత్య చేసుకో బోయిన ఓ ట్రాన్స్‌జెండర్‌ను గణేష్ నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా విధుల్లో ఉన్న సిబ్బంది కాపాడిన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మధ్యాహ్నం సూరారం లోని లింగా చెరువులో ఓ ట్రాన్స్‌జెండర్ దూకింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న డీఆర్‌ఎఫ్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది చెరువులో దూకి ఆ ట్రాన్స్‌జెండర్‌ను ఒడ్డుకు చేర్చారు. సీపీఆర్ చేసి స్థానికంగా ఉన్న నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ట్రాన్స్‌జెండర్ వయస్సు 45 నుంచి 50 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమం గా ఉందని పోలీసులు పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ది సూరారం కాలనీ లేదా రాజీవ్ గృ హకల్ప కాలనీ అయి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.



ట్రాన్స్‌జెండర్‌ను బయటకు తీసుకొస్తున్న సిబ్బంది, సీఆర్‌పీ చేస్తున్న డీఆర్‌ఎఫ్ బృందం సభ్యుడు

మోతీనగర్‌లో నగర సంకీర్తన

మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్ శ్రీ శృంగేరి శారద శంకర మఠం ఆవరణలో బుధవారం శ్రీ మద్భాగ వత సప్తాహ జ్ఞాన యజ్ఞ మహోత్సవం వేడుకలు ఘనం గా ప్రారంభమయ్యాయి. మోతీనగర్ ప్రధాన వీధుల్లో నగర సంకీర్తన నిర్వహించారు. ఆలయ ధర్మాధికారి సీవీ ఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ.. ఈ మహోత్సవాలు ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజు వివిధ పూజా కార్యక్రమాలతో పాటు మేధావులు, విద్యా వంతులతో ఉపన్యాసాలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని కోరారు.

